తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 20-03-2024 | పేజీ-12

# మల్లారెడ్డి కాలేజీల్లో ఫీజుల దందా

### ఐటి దాడులు చేపట్టిన అధికారులు

హైదరాబాద్,మార్చి19: బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎక్కువ ఫీజుకు యాజమాన్యం అమ్ముకుంటోందనే ఆరోపణలు రావడంతో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో 40 మంది విద్యార్థులను డిటైన్ చేయడంతో సోమవారం అక్కడ ఉద్రిక్త

మిగతా 2లో..

# మేఘావృతం

### ఉపరితల ద్రోణి ప్రభావం

### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేఘావృతం

### పలుచోట్ల అకాల వర్షాలకు అవకాశం

### అకాల వర్షంతో రైతులకు నష్టం

### వెంటనే ఆదుకోవాలన్న హరీష్ రావు



హైదరాబాద్,మార్చి19: పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఒకటి కేంద్రీకృమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ద్రోణిదక్షిణ తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీ కృతమైన ఉపరితల ఆవర్తనం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ ఎల్లుండి కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, వడగళ్ళతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగా లులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో పాటు

మిగతా 2లో..



# దమ్ముంటే లోకల్ అభ్యర్థిని నిలబెట్టాలి

### సిఎం రేవంత్‌కు ఈటల సవాల్

హైదరాబాద్,మార్చి19: సిఎం రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలని, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటలకు ఏం సంబంధం అని

మిగతా 2లో..

# కేసీఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

### పార్టీ మారపు ప్రచారంపై మండిపడ్డ ఎర్రబెల్లి

### ఆకురాలే కాలమన్న మాజీ ఎమ్మెల్యే వినయ్

వరంగల్,మార్చి19: కేసీఆర్ సారథ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం జరుగుతోం దని కొట్టిపారేశారు. తనకు పార్టీ మారే ఉద్దేశం లేదన్నారు. బీజేపీలోకి వెళ్తున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని..బీఆర్ఎస్

మిగతా 2లో..



# తెలంగాణ ఎంపి సీట్లపై సిడబ్ల్యూసి చర్చ

### ఒకటి రెండు రోజుల్లో సీట్ల ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి19: ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మంగళవారం నాడు సమావేశం అయింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర సభ్యులు హాజరయ్యారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్ణాటక, తెలంగాణ ,

మిగతా 2లో..





# రిజర్వాయర్లలో సరిపడా నీటినిల్వలు

మొదటిపేజీ తరువాయి..

ఆందోళనలు అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీటి లభ్యత, వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు తీసుకున్నచర్యలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షించారు.

ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షల స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని సి.ఎస్. తెలిపారు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్య శాఖ కమిషనర్ దేవసేనలు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి పరీక్షలు మొదలై రెండు రోజులు అయ్యాయని, మిగిలిన పరీక్షలను కూడా ఏ విధమైన ఇబ్బందులు కలుగ కుండా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం తోపాటు ప్రతీ కేంద్రం వద్ద కనీసం ఒక కానిస్టేబుల్ లేదా హోమ్-గార్డును నియమించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లను తేవడం తిరిగి పోస్టాపీసీలు తీసుకెళ్లేటప్పుడు తగు బందోబస్తు ఉండాలని పేర్కొన్నారు. ఈవిషయంలో విద్యా శాఖ, పోలీస్ అధికారులు తగు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఇటీవల ముగిసిన ఇంటర్ పరీక్షలను విజయ వంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్లను, అధికారులను సి.ఎస్ అభినందించారు.

# దమ్ముంటే లోకల్ అభ్యర్థిని నిలబెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు. ఈ ప్రాంతంతో సంబంధం ఏంటని అంటున్నావు కదా.. నీకు నిజంగా దమ్ముంటే ఈ ప్రాంతం నుంచి ఒక ఎంపీ అభ్యర్థిని నిలబెట్టు. బయటి వ్యక్తిని నిలబెడితే నీ సంగతి చెప్తాం. రేవంత్‌కు దమ్ము లేదు. అభ్యర్థి కోసం వెతుకుతుండు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలట. ఈటల రాజేందర్‌ను తట్టుకోవాలంటే రూ. 400 కోట్లు ఖర్చు పెట్టేతోడు కావాలి అని ఈటల పేర్కొన్నారు.

# మల్లారెడ్డి కాలేజీల్లో ఫీజుల దందా



మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. లాభాపేక్ష కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కల్ని రికార్డుల్లో సక్రమంగా చూపించడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎంతకు అమ్ముకున్నారనే దానిపై ఐటి అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఏ విద్యార్థి ఎంత ఫీజు కట్టాడనే దానిపై ఫోకస్ పెట్టారు. కాలేజీ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఐటి అధికారులు? వాటిని తమ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఇప్పటికే కాలేజీ మేనేజ్ మెంట్, సిబ్బందిని ఐటి అధికారులు ప్రశ్నించారు. బంధువుల పేర్లతో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం. ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతున్నాయి.

# కేసీఆర్ సారథ్యంలోనే పనిచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు ఇలా ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. క్యాడర్ అవన్నీ అలవాటేనని ఎర్రబెల్లి.అన్నారు. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ అని ఎర్రబెల్లి కొనియాడారు. నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదని.. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే తాము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటామని భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్న ఎర్రబెల్లి... ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీలకు వెళ్లే నాయకులపై బీఆర్ఎస్



నమ్మవద్దని ఎర్రబెల్లి సూచించారు. ఆనాడు వైఎస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టిన తాను పార్టీ మారలేదని చెప్పారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావు ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎర్రబెల్లి స్పందించారు. అసలు ప్రణీత రావు ఎవరో కుడా తెలియదన్నారు. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసే నాయకులు అధికార పార్టీలోకి పోతున్నారని ఎర్రబెల్లి విమర్శించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలు అమలు చేయలేదని.. ఎన్నికల కోసమే డ్రామా చేశారని ఆరోపించారు. కనీసం కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి నేత దాస్యం వినయ్ భాస్కర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదని చెప్పారు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారని అన్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయని వినయ్ ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తాను ఫుల్ టైం పొలిటీషియన్ అని తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పారు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం ఏం లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

# తెలంగాణ ఎంపి సీట్లపై సిడబ్ల్యూసి చర్చ

మొదటిపేజీ తరువాయి..

గుజరాత్, మధ్యప్రదేశ్, చండీఘడ్, సిక్కిం , వెస్ట్ బెంగాల్, అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ నుంచి టీపీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 82 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాల్లో 4 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. 13 పార్లమెంట్ స్థానాలపై నేడు(మంగళవారం) సమావేశంలో చర్చించనున్నారు.

సీఈసీ సమావేశంలో తెలంగాణలో దాదాపు 7 నుంచి 9 ఎంపీ స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చే అవకాశం ఉంది. రెండ్రోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.



# చెట్టుపై నుంచి కింద పడి వ్యక్తి మృతి



**పరిగి, మార్చి 19: (ప్రజా జ్యోతి)** చెట్టుపై నుంచి క్రింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగింది. పూడూరు మండలం సిరిగాయిపల్లి గ్రామానికి చెందిన అంబటి నారాయణ (53) మంగళవారం ఉదయం తన పొలానికి వెళ్తున్నానని చెప్పి పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి వెళ్లి అక్కడ 10 గంటలకు బ్యాగరి సుభాష్ కు చెందిన చింతపండు చెట్టు ఎక్కి చింతపండు రాల్పుతుండగా ప్రమాదవశాత్తు చింత కొమ్మ విరిగి క్రింద పడగా తలకు రక్త గాయమై చేతులు, కాలు విరిగి చనిపోయాడని తన గ్రామస్తుడు జగని బాలయ్య ద్వారా తెలుసుకొని పెద్ద ఉమ్మెంతాంల్ గ్రామానికి వెళ్లి చూడగా తన భర్త చనిపోయి ఉన్నాడని మృతుడు భార్య అంబటి లక్ష్మి చెన్గోముల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినది. తన భర్త మరణం పై ఎలాంటి అనుమానం లేదని చింత చెట్టు పై నుంచి పడిపోయి చనిపోయాడని తన ఫిర్యాదులో పేర్కొనగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిస్తున్నట్లు చెన్గోముల్ ఎస్సై ఎస్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# ఓవర్టేక్ చేయబోయి ద్విచక్రవాహనదారుడు మృతి

**పరిగి, మార్చి 19 : (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని సుల్తాన్పూర్ గేటు సమీపంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారుడు శాబాప్ప (35) సంవత్సరాలు గ్రామం బాలసెడి, యాదగిర్ జిల్లా వాసి బస్సును ఓవర్టేక్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం ద్విచక్ర వాహనం ను ఢీకొనడంతో శాబప్ప మృతి చెందాడు. ఈ మృతి పై ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఫిర్యాదు వచ్చిన తర్వాత కేసు నమోదు చేయడం జరుగుతుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.



# బాధ్యత కుటుంబానికి డోకూర్ ప్రభాకర్ రెడ్డి ఆర్థికసాయం



**(ప్రజా జ్యోతి మార్చు19తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి పెద్దూర్ తండకు చెందిన కేతావత్ శంకర్ సన్నాఫ్ కేతావత్ హరియా నిన్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి వారిదహన సంస్కారానికి మూడు వేల 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దూర్ తండా గ్రామ నాయకులు ఎం శ్రీను,మాజీ వార్డ్ మెంబర్ రవీందర్,పరిందర్ చందు చంద్ర హీర లాల్ రమేష్ రవి ఏస్.రమేష్ కె. బాలు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన
## ప్రీతంకు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర టిపిసిసిఎస్ఎల్ చైర్మన్ నగరిగారి ప్రీతం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమతులైనందుకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ఈ ఒక పదవికి సమర్థవంతమైన న్యాయకత్వం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి దళిత జాతి అభ్యున్నతి కోసం యువకుడు, ఉత్సాపరుడు, నీతిమంతుడు, సమర్ధుడైన నగరి గారి ప్రీతం కి పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర దళిత విభాగం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకీర్ , మన్నే జీవన్, రాకేష్ ముదిరాజ్, సాయికిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం అందజేత

చలో చంద్రధన జయప్రదం చేద్దాం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను



**(ప్రజా జ్యోతి మార్చు19/ తలకొండపల్లి)** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో ఈనెల మార్చ్ 26న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మార్చ్ 26న ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ప్రజాప్రతినిధులు, నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం ఫూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి సూదకర్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు నాయకులు డెవిడ్ గ్రామ మాజీ తాజా ఉప సర్పంచ్ సూదకర్ మహేష్,గ్రామ యువకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ కు చంద్రధనలో మార్చ్ 26న జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ప్రవీణ్ కుమార్ ,ఎం కుమార్,ఎం మల్లేష్ ,ఎం గణేష్ ,ఎం వంశీ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన
## కల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కల్వ సుజాత ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాచర్ల విష్ణు మినిస్టర్ క్వార్టర్స్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ ఈ పదవికి సమర్థమంతమైన న్యాయకత్వం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రహించి ఆర్యవైశ్య మహిళకు పదవి ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఆర్యవైశ్య సంఘానికి ప్రాముఖ్యత ఇచ్చిన దాఖలాలు లేవని నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య సంఘానికి గుర్తివ్వడం హర్షణీయమని అన్నారు. ఆర్యవైశ్య సంఘంలో కూడా నిరుపేదలు ఉన్నారని వారి సంక్షేమానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం తరపు నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, పోసల రాజు, కుమార్ యాదవ్, తదితరుల పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అనాధల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– అనాధల అధ్యక్షుడు వెంకటయ్యకు ఎమ్మెల్యే కూనంనేని హామీ

**హైదరాబాద్, మార్చి 19 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో అనాధల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చినట్లు అంజలీ తెలంగాణ అనాధ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెంకటయ్య తెలిపారు. అనాధల కోసం 26 సం.లు పోరాడడం ఎంతో గొప్ప విషయం అని ఎమ్మెల్యే తనను అభినందించారని వెంకటయ్య చెప్పారు. త్వరలో అందరిని కలుపుకుని పెద్దెత్తున అనాధల సమస్యలపై పోరాడుదామని కూనంనేని చెప్పారని తెలిపారు. అనాధలకు సపోర్ట్ చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపినట్లు వెంకటయ్య పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం
- బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అల్లం హరీష్ గౌడ్



మొయినాబాద్, మార్చి 19 (ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం హరీష్ గౌడ్ పిలుపునిచ్చారు. చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన బిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపీ టికెట్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఇచ్చినందుకు తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్న సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఈ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని కార్యకర్తలను కోరారు. డబ్బులతో ఎంపీ టికెట్ కొనవచ్చు కానీ ఓటర్లను కొనలేరని హరీష్ గౌడ్ స్పష్టం చేశారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

- ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య



యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోచింగ్ తో కూడిన ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం బాల బాలికల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నాయని ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను మల్కాజ్ గిరి (ఎదులాబాద్ - ఘట్కేసర్) ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 18 వరకు సమర్పించాలని ప్రవేశ పరీక్ష మే 5న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సందేహాలకు 180042545678 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించవచ్చని సూచించారు. గురుకులాల్లో ఖాళీగా ఉన్న 6, 7, 8, 9 తరగతులకు నోటిఫికేషన్ విడుదలైందని ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు ఈనెల 23 వరకు దరఖాస్తులు సమర్పించాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయం

నందిగామ, మార్చి 19 (ప్రజాజ్యోతి): మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని అన్నారు.

# ఏసిపి కెవిపి రాజును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




ఇబ్రహీంపట్నం, మార్చి 19 (ప్రజాజ్యోతి): మంచాలలోని ఆరుట్లలో ఏసీపి కేవీపి రాజు ఇతర పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష ఆధ్వర్యంలో ఆ నాయకులు ఏసీపీని ఘనంగా సన్మానించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఏసీపి సూచించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి దాసరమోని రమేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బుగ్గ రాములు, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఆనంగళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు బస్టాండ్‌లో పట్టుబడిన గంజాయి

- గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్







కొత్తూరు మార్చి 19 (ప్రజా జ్యోతి) గంజాయిను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను శంషాబాద్ ఎస్ఓటీ అధికారులు పట్టుకున్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో స్కూల్ దగ్గర పాన్ డబ్బాలలో గంజాయి చాక్లేట్ల విక్రయం ఘటన మరువక ముందే బస్టాండ్ లో గంజాయి అమ్మకం కలకలం రేపింది. కూలీలనే టార్గెట్ చేసుకుని వారికి గంజాయి అమ్ముతున్న వ్యక్తులను శంషాబాద్ ఎస్ఓటీ అధికారులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూర్ ప్రాంతానికి చెందిన ప్రకాశ్ (22), రాళ్లగూడ ప్రాంతానికి చెందిన వెంకటేశ్ (40) తో శంషాబాద్ లో ఒక అడ్డ వద్ద పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ ఒక ముఠాగా ఏర్పడి సులువుగా డబ్బు సంపాధించాలనే ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా కొత్తూర్ ప్రాంతంలో గంజాయి ప్యాకెట్లను అమ్ముతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆదివారం శంషాబాద్ నుండి వచ్చిన వీళ్ల అనుమానాస్పదంగా బస్ స్టాండ్ లో తిరుగుతుండగా వారిని తనిఖీ చేయగా వారి నుండి గంజాయి ప్యాకెట్లు (320గ్రాములు) లభ్యమైనట్లు తెలిపారు. గంజాయిని దూల్ పేట నుండి తీసుకుని వచ్చి, చిన్న చిన్న ప్యాకెట్స్ గా తయారు చేసి స్థానిక అడ్డమీదకు వచ్చే కూలీలకు ఎక్కువ రేటుకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొత్తూర్ ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు.

# నందిగామ మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షునిగా చంద్రశేఖర్


నందిగామ, మార్చి 19 (ప్రజాజ్యోతి): నందిగామ మండలం నాయి బ్రాహ్మణ అధ్యక్షునిగా చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా రామచంద్రయ్య సెక్రటరీగా రాజ్ కుమార్, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ గా రాములు రమేష్, మిట్టు, మల్లేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పరిశోధనతోనే ఉత్తమ భవిష్యత్తు

- ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ సి హెచ్ ప్రసాద్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థి అధ్యయన ప్రాజెక్ట్ ల పై అవగాహనా కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. హెచ్. ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. హెచ్. ప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థులు పరిశోధన లో రాణించినపుడే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రాజెక్ట్ లు రూపొందించడం వల్ల అనుభవం వస్తుందని అది భవిష్యత్తులో పి. హెచ్ డి చేసేటపుడు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. హేతు బద్ధ పరిశోధన ఉన్నత భవిష్యత్తును ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో చరిత్ర బాగాదిపతి డా కె. శ్రీనివాస్, ఎకనామిక్స్ విభగాధిపతి డా టి. మల్లేషం , రాజనీతి విభాగాది పతి డా డి సుజాత , పాలన శాస్త్ర విభాగాది పతి వి. గురుమూర్తి,అధ్యాపకులు డా. ఎం శ్రద్ధానందం, డా. ఎన్. హరిబాబు, కొండల్ రెడ్డి, రఘుపతి, దేవదాసు, బిక్షపతి, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్రెడ్డి రాంరెడ్డికి కాంగ్రెస్ నాయకుల అభినందనల వెల్లువ

ఇబ్రహీంపట్నం, మార్చి 19 (ప్రజాజ్యోతి): తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మల్రెడ్డి రాంరెడ్డికి కాంగ్రెస్ నాయకుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో అబ్దుల్లాపూర్మెట్ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్ ఇతర నాయకులు చైర్మన్ గా నియమితులైన రాంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాంరెడ్డి మరెన్నో ఉన్నత పదవుల్ని చేపట్టాలని ఆ నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, సీనియర్ నాయకులు బుర్ర చంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మూల మహేష్, మండల కో-ఆప్షన్ గౌస్ పాషా, అశోక్ గౌడ్ దాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్ పదవి రెడ్డి సంఘం నేతలకే ఇవ్వాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : రెడ్డి కార్పొరేషన్ పదవి రెడ్డి సంఘాల నాయకులకు ఇవ్వాలని సిద్దిపేట జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు వట్టిపెల్లి రాజిరెడ్డి ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డిని కోరారు. కార్పొరేషన్ పదవి రాజకీయాలకు కాకుండా రెడ్ల కోసం పోరాటం చేసిన రెడ్డి నాయకులకు మాత్రమే రెడ్డి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని సిఎం కు విజ్ఞప్తి చేశారు. గతంలో 2018 రెడ్ల సమరభేరి సభలో అప్పుడు శాసనసభ్యులుగా ఉన్న రేవంత్ రెడ్డి రెడ్ల సమరబేరి సభ తారమతి పేటలో తను స్వయంగా వీక్షించి చూసి రెడ్ల కార్పొరేషన్ గురించి సమర బేరి సభలో వారు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కావున రెడ్డి సంఘం నాయకులకు మాత్రమే కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కోరారు.

# ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం (వర్క్ సైట్) శిశు సంరక్షణ కేంద్రాని ప్రారంభించిన జిల్లా ఎస్పీ




వనపర్తి టౌన్, మార్చి19 (ప్రజా జ్యోతి): ఇటుకలు పట్టుకోవడం అలవాటు చేసుకున్న ఇటుక బట్టి కార్మికుల పిల్లల చిన్ని చేతులకు మొదటిసారిగా స్లేట్‌లను పట్టుకోవడం, వారికి స్కూల్ డ్రెస్ లను అందజేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. వనపర్తి జిల్లా లోని మెట్టుపల్లి గ్రామ శివారులో మంగళవారం ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పని ప్రదేశంలోనే శిశు సంరక్షణ కేంద్రం (వర్క్ సైట్) పాఠశాలను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి చేతులమీదుగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ, ఏడీఎట్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో) జి సురేష్, సిడిపిఓ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో 49 మంది వలస కూలీల పిల్లలను శిశు సంరక్షణ కేంద్రం (వర్క్ సైట్) పాఠశాలలో చేర్పించి ఎయిడ్ ఎట్ యాక్షన్ ఎన్జీవో సహకారంతో చిన్నారులకు కొత్త యూనిఫారాలు, స్లేట్లు, పాఠ్యపుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు అందజేసి తరగతులను ప్రారంభించారు. ఎయిడ్ ఎట్ యాక్షన్ మల్టీ-గ్రేడ్ టీచింగ్‌లో శిక్షణ పొందిన వాలంటీర్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి వారు 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నర్సరీ నుండి నుండి 2 తరగతి వరకు విద్యనభ్యసించనున్నారు. సిడిపిఓ కృష్ణ చైతన్య, సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడీ పోస్టికాహారం పప్పు బియ్యం కోడిగుడ్లు బాలామృతం చిన్నారులకు ఇచ్చారు. యేపటికప్పుడు శిశు సంరక్షణ కేంద్రం (వర్క్ సైట్) పాఠశాలను పర్యవేక్షిస్తామని సిడిపిఓ కృష్ణ చైతన్య తెలిపారు. తదనంతరం జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బంది కలిసి ఇటుక బట్టి పరిసర ప్రాంతాలను, ఇటుకలు తయారు చేసే విధానాన్ని అక్కడ పనిచేస్తున్న కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వర్‌రావు, వనపర్తి సీఐ నాగభూషణం, ఆత్మకూరు సిఐ శివ కుమార్, ఏహెచ్టియు ఇన్చార్జి ఎస్ఐ అంజద్,వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, ఎన్జీవోస్ జి సురేష్, సిడిపిఓ కృష్ణ చైతన్య, అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, డిసిపిఓ రాంబాబు, కౌన్సిలర్ సౌజన్య, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



నంగునూరు ప్రజాజ్యోతి : నంగునూరు తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ధరణి తాసిల్దార్ లాగిన్ లో ఏం ఆప్షన్స్ ఇచ్చారో పరిశీలించారు. మండలంలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో తాసిల్దార్ అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సాధారణంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ కు సూచించారు.

# మంతుర్ బిజెపి గ్రామ బూత్ కమిటీ ఎన్నిక

- బిజెపి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి
- మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి
- రాయపోల్ మండలం బిజెపి అధ్యక్షులు రాజా రాజా గౌడ్



రాయపోల్ మార్చి 19 (ప్రజా జ్యోతి): రాయపోల్ మండలంలోని మంతూర్ గ్రామంలోని మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం బిజెపి బూత్ కమిటీల వెరిఫికేషన్ ను చేయడంతో పాటు బూత్ కమిటీలను వేయడం జరిగిందని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రామంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ బిజెపి సత్తా చాటి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఇందులో బాగానే మంతూర్ గ్రామ నూతన బూత్ కమిటీ అధ్యక్షులుగా దండు స్వామి. రజనీకాంత్ రెడ్డిలను నియమించడం జరిగిందని రాజా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి. సీనియర్ నాయకులు సిద్దంకి ప్రభాకర్ రెడ్డి. సమరేందర్ రెడ్డి బిజెపి కార్యకర్తలు. మండల. గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు.. నిఘాలు షురూ

- విస్తృతంగా వాహన తనిఖీలు - అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు - మద్యం, నగదు, ఇతర తరలింపు పై ప్రత్యేక దృష్టి




వనపర్తి ప్రతినిధి, మార్చి19(ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేపట్టారు.ఎన్నికల కోడ్ వెలవడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేసే అవకాశాలు ఉన్న సందర్భంగా వాటిని అడ్డుకట్ట వేసేందుకు వనపర్తి జిల్లా ఎస్పీ. రక్షిత మూర్తి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రత్యేక పోలీస్ అధికారులు వనపర్తి జిల్లా కేంద్రంలో పలు బెల్ట్ దుకాణాలు, ఇతర వాటిపై దాడులు చేశారు. దాడుల్లో నాలుగు బెల్ట్ మద్యం దుకాణాల నుంచి 85లీటర్ల మద్యం స్వాదినం చేసుకొని వారిపై కేసులు నమోదు చేశారు.అలాగే పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో ఓ వ్యక్తి కర్నూల్ నుండి విపనగండ్లకు తన యొక్క కారులో రూ.90,300లు ఎలాంటి అనుమతి లేకుండా తీసుకువస్తుండగా.. పోలీసులు పట్టుకున్నారు.

**జిల్లాలో మూడు చెక్ పోస్టులు..**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి అక్రమ డబ్బు,మద్యం తరలించకుండా ఉండేందుకు జిల్లాలో మూడు చెక్ పోస్టులు పోలీసులు ఏర్పాటు చేశారు.చెక్ పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలు ముమ్మరం చేపట్టారు.జిల్లాలోని బుద్దారం గండి వద్ద, వెల్ట్ ర్ పోలీస్ స్టేషన్ వద్ద, పెబ్బేరు బైపాస్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, అక్కడ వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగితాయని పోలీసులు చెబుతున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘీ%శీ%చి పట్టుబడిన వారిపై చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఆహ్వాన పత్రిక అందజేత

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :పట్టణం లోని పారుపల్లి లోని నెహ్రూ పార్కు రోడ్ లోని శ్రీ అలువేలుమంగా సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (పాత) వారి 54వ వార్షిక బ్రహ్మోత్సవములు ఈ నెల 18 సోమవారం నుండి 22 శుక్రవారం వరకు బ్రహ్మోత్సవములు జరుగుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు కు ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను శ్రీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు అందజేశారు. బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం, బిజెపి సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు పుల్లయ్య గారి వెంకట్ గౌడ్, శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు కాసన గొట్టు సంతోష్ కుమార్, ఉప్పులంచ లోకేష్ పాల్గొన్నారు.

